## వికృత ఉగాది

ఈ ఉగాదికి పచ్చడి కోసం వెదుక్కోవాల్సిన పని లేదు
వేప పువ్వంత వెర్రి ఆర్ధిక వ్యవస్థ
బెల్లం లాంటి సచిన్ రెండొందలు
పచ్చి మామిడి కాయ పులుపు లాంటి మాంద్యం
కలిపి పెడుతుంది ప్రపంచీకరణ వికృత పచ్చడి.
దానికి తోడు పచ్చడిలో పడుతుంది ఈసారి
విడిపోవాలనే విబేధాల వికారం.
ఇంగితజ్ఞానంతో చక్కదిద్దుకుందాం
గాడి తప్పిన వ్యవస్తావస్థలని
వెదుక్కుందాం జాడ తెలియని ఐకమత్య సంస్థలని
కాపాడుకుందాం రాజకీయాల మధ్య నలిగిపోతున్న పసి ప్రాణాల్ని!

ఈ ఉగాదికి ప్రపంచ శాంతికి, మీ బాధల ఉప శాంతికి
మంచి ఉపాయాలు తట్టాలనీ,
ఈ ఏడు తట్టెడు అపాయాలు తప్పాలనీ
కష్టాల వరదల్లో కూడా తెప్పలా తేలి ఆడాలనీ
విబేధాలు వదిలి అనుబంధాలు పెంచుకోవాలనీ
ఆశిస్తూ ఆహ్వానిద్దాం వికృత నామ సంవత్సరాన్ని
రెండువేల పదవ దశకాన్ని!

మహేష్ శనగల

2010

స్వయంకృత నామ ఉగాది

యూకేజీలో లేజీ పిల్లాడిలా
లెక్కలు తప్పి చిక్కుల్లో పడిన ఎకానమీ
ఎంత ఉత్తేజ పరిస్తే
అంత నిస్తేజ పడుతుంది
ఎక్కాలు మరిచిన ఎనకానమీ
ఈ ఉగాది హోరుకి జోరుగా ఊగేపి
గులాబీ రంగు చీటీలూ
తిరుగు ముఖం పట్టిన
వలసవాసుల తెలుపు జండాలు

ఈ ఉగాది పచ్చడిలో ఎప్పుడూ లేనంత చేదు
పంటికి జివ్వున తగిలింది ఎక్కువైన పులుపు మోతాదు
అవును మరి వందేళ్ళ పిచ్చుల పిడి జీపితం తర్వాత
వేడెక్కింది ప్రపంచం చివరికి
వేలం వెర్రి రియలెస్టేటు చేటు వ్యవహారాల వాత
వెగటుగా తగిలింది సగటు ప్రజలందరికి

విరోధి నామ ఉగాదికి మారుతోంది మన విశ్వం ఉనికి
మరో ప్రపంచం ఎదురు చూస్తుంది
ప్రశ్నార్థమైన తొమ్మిది వందల కోట్ల మానవుల మనుగడకి.
తీపి మాటలు చెప్పి మభ్యపెట్టుకోవడం మాని
ఉద్యమిద్దాం చేదు నిజాలని మనసులో పూని.

-మహేష్ శనగల,
కాపీ రైటు 2009

ఏ బీ సీ డీ ఉగాది

వసంతం వెకేషన్ తో వచ్చింది
స్ప్రింగ్ బ్రేక్ అయిపోయింది
నిన్ననే మరి కొంచెం మంచు పడింది
పిట్టల జట్టులు పిల్లా పాపలతో ఇంకా
సౌతమెరికాలో మకాం పెట్టి ఉన్నాయి
లాన్ మోపింగ్ వాడు ఇంకా నిద్దరోతున్నాడు
టాక్సులవాడు గుమ్మం దగ్గర
కాసుల కోసం కాసుక్కూర్చున్నాడు

ఈ మెయిల్లోనో తెలుగు బడిలోనో
ఫలానా రోజున ఉగాది వస్తుందని
చల్లగా సెలవిచ్చారు పెద్దలు
ఈ ఉత్సవాన్ని మిన్నగా జరుపుకోవాలని
పథకాలు వేశారు పిన్నలూ పెద్దలూ

అమెరికాలో అన్ని తెలుగు పండగల్లాగా
వీకెండ్లోనే వస్తుంది ఉగాది.
మూడు పాటలు ఆరు dance ప్రోగ్రాములతో,
కారం దట్టించిన తెలుగు భోజనాలతో,
ధళ ధళలాడే జరీ బట్టలతో
వెలుగుతూ వస్తుంది ఉగాది.

శనివారం సాయంత్రం
ఇంపోర్టెడ్ మామిడి పళ్ళూ
స్మగుల్డ్ వేప పువ్వులు
మెక్సికన్ బెల్లం గడ్డలు రంగరించారు
హాల్లోకి రాగానే ఇదిగోనోయ్ ఉగాది పచ్చడి
అని ప్రసాదం పెట్టారు

పోను పోనూ:
ప్రియమైన పెట్రోలు చేదవుతుందని
మనకు కన్న గడ్డపై మమకారం తీయనవుతుందని
అరవై వసంతాలు తలుచుకుంటేనే పుల్లగా ఉంటుందని
ఉగాది పచ్చడి నోట్లో వేసుకుంటూ చెప్పింది బామ్మ,
"ఒక్క సారైనా పదహారణాల పచ్చని తెలుగు ఉగాదిని
తెలుగు గడ్డపై రుచి చూడరా మనవడా!"
అని నాకు బెంగగా చెప్పింది బామ్మ.

ఇదీ ప్రతి ఏడాదీ మా ఏ బీ సీ డీ ఉగాది!
గ్రీన్ కార్డులతో పచ్చగా వచ్చే తెలుగు సంవత్సరాది!

- మహేష్ శనగల
(c)2008. web@mahesh.org

గ్లోబల్ ఉగాది

యుగాల క్రితం జంబూద్వీపంలో
వసంతానికి ఒక్కసారి వచ్చి
వేప పువ్వులు, చెరుగ్గడలు, వగైరా ధరించి
సింబాలిగ్గా దిగేది ఉగాది వనిత
ఉగాది పచ్చడి తినిపించి
పంచాంగ శ్రవణం వినిపించి
జీవితానికి అర్థాన్ని విశదీకరించేది
పదహారణాల ఉగాది కాంత.

వైటూకే కి ఇటువైపు,
అవుట్సోర్సింగ్ కి అటువైపు
జంబూ ద్వీపం నుండి జపాన్ వరకు
అనకాపల్లి నుండి ఆస్ట్రేలియా వరకు
రాజమండ్రి నుండి రష్యా వరకు
ప్రపంచమంతా పోలోమంటూ వలసల వలలు విసిరాం
మన సంస్కృతిని గ్లోబంతా నాట్లు వేశాం
ఉగాది వనితకిప్పుడు
చెప్పులరిగేలా తిరిగినా తరగని పని!

రవి అస్తమించని ఆంధ్ర ప్రవాసుల మల్టీ నేషనల్ ఉగాది
ప్రాంతీయ ఆచారమే కాదు
ఒక్క రోజు వ్యవహారం కూడా కాదు!
తన వీసాల ఐటినరీని బట్టి
ప్రవాసుల కల్చరల్ ప్రోగ్రాముల తేదీల బట్టి
అటూ ఇటుగా, ఏమారకుండా సుమారుగా వస్తుంది
మామిడి కాయలు, వేప చెట్లు లేక పోయినా దీపిస్తుంది
ఆర్కిటిక్కు నుండి అంటార్కిటిక్కు వరకు
తరతమ బేధం లేకుండా అందరినీ అలరిస్తుంది
గ్లోబల్ ఉగాది వనిత
ప్రపంచమతా చాటుతుంది మన నూతన సంవత్సరం ఘనత!

- మహేష్ శనగల

# ఎన్నారై ఉగాది

ఇంత దూరాన ఇన్ ఫర్మేషన్ ధూళిలో
డాలర్ల ధవళ కాంతిలో వూగిసలాడుతూ
ఆంధ్రమో రామచంద్ర అంటూ అలమటిస్తుంటాం మనం
ఆత్రంగా ఉగాదిని ఆవ్వానిస్తుంటాం మనం

ఔట్ సోర్సింగ్ ఆటల నడుమ
గ్రీన్ కార్డుల వేటల నడుమ
గ్రోసరీ షాపులో ఫారెన్ మామిడి కాయలతో
తరుగుడు పడని వింత బెల్లం ముక్కలతో
విదేశీ కోయిలల వసంత కూతలతో
వస్తుంది ఎన్నారై ఉగాది.

దూరపు బంధువులా
శోభనం గదిలోకి వచ్చే పెళ్ళి కూతురిలా
శాటిలైట్ సబ్ స్క్రిప్షన్ ఛానెల్లా
వీసాపై వచ్చిన దేవుళ్ళ ముందుకి
వీసా తీసుకుని మరీ వస్తుంది ఒంటరి ఉగాది.

పొడుగాటి తియ్యని చెరుగ్గడలుండవు
విరగ బూసిన వేప చెట్లుండవు
గోడ పక్కన గుడిలో మైకుల రొదలుండవు
గుమ్మం మీద మామిడి తోరణాలుండవు
అసలు ఇక్కడి వసంతాగమనం
సీయెన్నెన్ లో చెబితే గాని తెలీదు
ఉగాది ఉపాగమనం
ఫోన్ లో అమ్మ చెబితే గాని తెలీదు

ఒక ట్యాంకు ఉగాది పచ్చడిలో
చేదు నిజాలు గ్యాలన్ కి రెండున్నర
పులిసిపోయిన స్టాక్ ఆప్షన్ లు వెయ్యున్నర
తియ్యని సాటి తెలుగు వారి మమకారం ముక్కోటిన్నర
కలిపి ఆస్వాదిద్దాం మనం
కలిసి క్రొత్త ఎన్నారై యుగాన్ని
ఆవిష్కరిద్దాం మనం

- మహేష్ శనగల © 2006

Please forward your comments to ms @ mahesh.org
Mahesh Senagala, San Antonio, TX 78209